


The Department of Chemistry (UG & PG) has organised a Virtual Awareness Talk on *"**Impacts Of Depletion of Ozone Layer** "*on 16th September 2021 by Prof. R. Venkatnadh, Research co-ordinator, GITAM University, Bangalore. In his lecture he creates awareness about the importance of Ozone and adverse effects caused by the depletion of Ozone.

He also explained the ozone layer, a fragile shield of gas, protects the Earth from the harmful portion of the rays of the sun, thus helping preserve life on the planet.

The phase out of controlled uses of ozone depleting substances and the related reductions have not only helped protect the ozone layer for this and future generations, but have also contributed significantly to global efforts to address

climate change; furthermore, it has protected human health and ecosystems by limiting the harmful ultraviolet radiation from reaching the earth.








ఓజోన్ పరిరక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యం

Andhra Jyothi 9:50 am

ఈనాడు
epaper.eenadu.net

## ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ఓజోన్ పొరను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బెంగళూరుకు చెందిన గీతం విశ్వవిద్యాలయం రసాయనశాస్త్ర విభాగాధిపతి ఆర్.వెంకటనాథ్ అన్నారు. కొత్తపేట, కేబీఎన్ కళాశాల రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా 'ఓజోన్ పరిరక్షణ' అనే అంశంపై వెబినార్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవులు వినియోగించే విలాస వస్తువుల నుంచి వచ్చే వాయువులు ఓజోన్ పొరను తీవ్రంగా ప్రభావితం చేస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు సమాజాన్ని జాగృతం చేయాలని సూచించారు. ఓజోన్ పొరను కాపాడుకోవడం వల్లే జీవరాశి మనుగడ ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు విద్యార్థులు ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు వారి వారి రంగాల్లో చోటు చేసుకుంటున్న మార్పులను గమనిస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి కృష్ణవేణి, అధ్యాపకులు కిరణ్‌కుమార్, భాగ్యకుమార్, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

Date : 17/09/2021 EditionName :
ANDHRA PRADESH( AMARAVATI. )
PageNo : 04

## ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత

### ప్రొఫెసర్ వెంకటనాథ్

వన్‌టౌన్, సెప్టెంబర్ 16 (ప్రభన్యూస్) : ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత అని గీతం విశ్వవిద్యాలయం (బెంగుళూర్) రసాయనశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్ వెంకటనాథ్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఓజోన్ పరిరక్షణ అనే అంశంపై వెబినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో పాల్గొన్న వెంకటనాథ్ మాట్లాడుతూ మానవులు వినియోగించే విలాస వస్తువుల నుంచి వచ్చే వాయువులు ఓజోన్ పొరను తీవ్రంగా ప్రభావితం చేస్తాయన్నారు. నేటి మానవ జీవన విధానం పర్యావరణాన్ని దారుణంగా దెబ్బతీస్తుందన్నారు. దీనిపై విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై సమాజాన్ని జాగృతం చేయాలన్నారు. ఓజోన్ పొరను కాపాడుకోవటం ద్వారానే జీవరాశి మనుగడ ఉంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరికీ అవగాహన పరిచేందుకు విద్యార్థులు ప్రతిన పూనాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు వారి వారి రంగాల్లో మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ విజ్ఞానానికి పదును పెట్టుకోవాలన్నారు. ఆ దిశగా అందరూ చైతన్యవంతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల రసాయన శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ జి. కృష్ణవేణి, అధ్యాపకులు డాక్టర్ కిరణ్ కుమార్, టి. భాగ్యకుమార్, కేపీటి విజయభాస్కర్ పాల్గొన్నారు.

Fri, 17 September 202
https://epaper.prabha